ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక


Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 199    మంగళవారం 28 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...

### ఇక ఫలితాలపై దృష్టి సారించాలి
### పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
రాష్ట్రంలో విద్యా రంగంలో సంస్కరణల పర్వం ముగిసిందని, ఇకపై కేవలం ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. విద్యార్థులకు మంచి మార్కులు రాకపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు తన పనితీరుకు మార్కులు తగ్గిస్తారని, కాబట్టి విద్యార్థులంతా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఉత్సాహపరిచారు. సోమవారం కృష్ణా జిల్లా కంకిపాడు మండలం పునాదిపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి లోకేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వసతులు, విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా ఆరా తీశారు.

**పదో తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి**

తనిఖీలో భాగంగా మంత్రి లోకేశ్ నేరుగా పదో తరగతి 'ఏ' సెక్షన్ గదిలోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గతేడాది ఈ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత శాతం కేవలం 67 శాతంగా ఉంది. ఇది రాష్ట్ర సగటు కంటే 11 శాతం తక్కువ. మీ సీనియర్ల కంటే మీరు బాగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్ అనేవి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశలు. నా జీవితంలో కూడా ఆ సమయంలోనే మార్పు వచ్చింది. ఇప్పుడు కష్టపడి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మీ భవిష్యత్తు బంగారుమయమవుతుంది" అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.

**చిక్కీకే ఎక్కువ మంది ఓటు**

అనంతరం పాఠశాలలో అమలవుతున్న 'సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్' అందజేత, మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. ప్రజాప్రభుత్వంలో ▶ 2లో

## శివాని మృతి నన్ను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
పోలవరం జిల్లా ఈర్లపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థిని ముర్రం శివాని ఆత్మహత్య చేసుకోవడంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మెగా పీటీఎంలో ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన విద్యార్థిని మృతి తనను కలచివేస్తోందన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు." పదో తరగతి విద్యార్థిని ముర్రం శివాని తనువు చాలించడం నన్ను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది. రంపచోడవరంలో నిర్వహించిన మెగా పీటీఎంలో వేదికపై ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన విద్యార్థిని బలవన్మరణం ఆవేదన కలిగించింది. ఆరోజు తన చదువు, ఉన్నత లక్ష్యాల గురించి శివాని నాతో చెప్పిన మాటలు గుర్తుకొస్తున్నాయి. ఎంతో భవిష్యత్ ఉన్న గిరి జన బిడ్డ ఇలా తనువు చాలించడం బాధాకరం. కారణాలు ఏవైనా తన కలలు నిజం కాకుండానే ఆ విద్యార్థిని దూరమవడం కలచివేస్తోంది. శివాని మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని అధికారులను ఆదేశించాను. సమస్యలు, కష్టాలు వచ్చినా విద్యార్థులు, యువత ధైర్యంగా నిలబడాలి. ఎవరూ ఒత్తిడి, నిరాశ, నిస్పృహలకు లోను కావొద్దు. ఎంతటి సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. మీ బాధ, ఆవేదనను కుటుంబ సభ్యులు, స్నేహితులు, ▶ 2లో

# గొడ్డలి పార్టీ నేతలతో వేదికలు పంచుకోవద్దు

### అదో విషవృక్షమని గుర్తుంచుకోండి
### ఆ పార్టీ నాయకుల ఉచ్చులో పడొద్దు
### తెదేపా నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
### 'ఇంటింటికీ తెలుగుదేశం' నిర్వహణపై దిశానిర్దేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
ఎట్టి పరిస్థితుల్లోనూ గొడ్డలి పార్టీ నేతలతో వేదికలు పంచుకోవద్దని తెదేపా నేతలకు ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అదో విషవృక్షమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ పార్టీ నాయకుల ఉచ్చులో పడొద్దని హెచ్చరించారు. తెదేపా ముఖ్యనాయకులతో ఆదివారం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సోమవారం నుంచి 45 రోజుల పాటు జరగనున్న 'ఇంటింటికీ తెలుగుదేశం' నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు సహా పార్టీ యంత్రాంగమంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని స్పష్టంచేశారు. వైకాపా కుట్రలు, తప్పుడు ప్రచారాల్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. "గత ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసినా.. వైకాపాలో మార్పురాలేదు. వారి విధ్వంసకర విధానాలు ప్రజలకు అర్థమయ్యేలా చెప్పండి. నిరంతరం ప్రజల్లో ఉంటే గొడ్డలి పార్టీ కుట్రల్ని బయటపెట్టొచ్చు. దీన్ని అగ్రనాయకత్వం నుంచి కార్యకర్త వరకూ బాధ్యతగా తీసుకోవాలి" అని చంద్రబాబు సూచించారు. వైకాపా ప్రభుత్వం చేసిన తప్పిదాలు, విధ్వంసం వల్ల ఆ పార్టీ 11 సీట్లకు పడిపోయిందన్నారు. తెదేపా సహా కూటమి పార్టీలు చేసిన పోరాటాలు.. 2024 ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలతో మంచి మెజార్టీలు సాధించగలిగామని గుర్తుచేశారు.

**కష్టంగా కాదు.. ఇష్టంతో పనిచేయాలి :** పార్టీ పనిని కష్టంగా కాకుండా ఇష్టంతో చేయాలని చంద్రబాబు అన్నారు. "ప్రజలు, కార్యకర్తలతో నాయకులెప్పుడూ సన్నిహితంగా ఉండాలి. గతంలో కూటమి పార్టీలకు ఓట్లేయాలని ఇంటింటికీ వెళ్లి చెప్పారు. అలాగే ఇప్పుడూ వెళ్లి ఎన్నికల హామీల అమలును ▶ 2లో

## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం..

### పౌరసరఫరాల శాఖ నిర్ణయాన్ని స్వాగతించిన పవన్ కల్యాణ్
### ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం
### సూపర్ ఫైన్ బియ్యం కేజీ రూ. 52
### పచ్చి బియ్యం కేజీ రూ. 50



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఊరట కలిగిస్తూ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని విక్రయించనున్నట్లు ప్రకటించారు. బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరుగుతున్న ధరల నుంచి సామాన్యులను కాపాడేందుకు, ఏపీ ప్రజలకు అండగా నిలిచేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. ఈ నిర్ణయం అమలు కోసం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారంటూ పవన్ కల్యాణ్ కొనియాడారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఈ బియ్యాన్ని అందుబాటులో ఉంచనున్నారు.

**ధరల వివరాలు:**

బీపీటీ సూపర్ ఫైన్ బియ్యం: కేజీ రూ. 52 గ్రేడ్-1 పచ్చి బియ్యం (రా రైస్): కేజీ రూ. 50 బహిరంగ మార్కెట్ ధరలపై అత్యవసరంగా సమీక్షించి, రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రజలకు అందుబాటు ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. ప్రభుత్వ తీరు సామాన్యుల ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వంలోనే ఉద్యోగులకు న్యాయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
ఉద్యోగులకు కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని ఉద్యోగ సంఘాల నాయకులు ముక్తకంఠంతో నినదించారు. తమను సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు మార్చడంపై హర్షం వ్యక్తంచేస్తూ.. సీఎం చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని



కొనియాడారు. జీఓ 53 ప్రకారం ఓపీఎస్ లబ్ధి పొందిన ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో కృతజ్ఞత సభ నిర్వహించారు. సీఎం చంద్రబాబు కటౌట్‌కు క్షీరాభిషేకం చేశారు. 'సముద్రమంత ఆనందం.. కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం.. థాంక్యూ సీఎం సర్.. జిందాబాద్ చంద్రబాబు నాయుడు' నినాదాలతో సభా ▶ 2లో

## పీవోకేపై అయితేనే పాక్‌తో చర్చలు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూలై 27)
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) గురించి తప్ప మరే అంశంపైనా పాకిస్థాన్‌తో మన దేశం చర్చలు జరపబోదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని ఆ దేశం జాతీయ విధానంగా మార్చుకుందంటూ విమర్శించారు. పాక్ ఎలాంటి దుస్సాహసాలకు



పాల్పడినా.. దాని ఊహకు కూడా అందనంత రీతిలో దెబ్బకొడతామని హెచ్చరించారు. 27వ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని కార్గిల్ యుద్ధ స్మారకంవద్ద రాజ్‌నాథ్ ▶ 2లో

## ఏటా రాష్ట్రవ్యాప్తంగా 'తెలుగు మహోత్సవాలు'



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
తెలుగు భాషా, సాంస్కృతిక వైభవాన్ని నలుదిశలా చాటేలా ఇక నుంచి ఏటా రాష్ట్రవ్యాప్తంగా తెలుగు మహోత్సవాలు నిర్వహిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల ప్రాంగణంలో జరుగుతున్న 'తెలుగు మహోత్సవం' ఆదివారం ముగిసింది. "నేటి సమాజానికి ఆంగ్ల భాష అవసరమే. అలాగని మాతృభాషను విస్మరించకూడదు. వైకాపా ప్రభుత్వంలో జరిగిన తప్పుల్ని కూటమి ప్రభుత్వం సరిచేస్తోంది. ప్రాథమిక విద్యలో తెలుగు భాషను తప్పనిసరి చేసింది" అని ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. తమిళుల తరహాలో తెలుగు భాష పరిణామక్రమంపై ప్రత్యేక డాక్యుమెంటేషన్ చేయాలని ఆయన సూచించారు. భాషా పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

**భాషావికాసానికి రామోజీరావు కృషి ఎనలేనిది**

'ఈనాడు' పత్రిక ద్వారా తెలుగు భాషా వికాసానికి రామోజీరావు ఎనలేని కృషి చేశారని రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కొనియాడారు. అనంతరం పలువురు కవులు, రచయితలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను అభినందించారు. మండలి వెంకటకృష్ణారావు అధికార భాషా సంఘం ఛైర్మన్ పూల త్రివిక్రమరావు, ప్రముఖ గాయని శోభారాజ్, సాంస్కృతిక, సృజనాత్మక సమితి సీఈవో మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ అచ్చెన్నాయుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 27)
రాష్ట్రంలో బీమా బకాయిలు విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు 1,900 కోట్ల పంటల బీమా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడతలవారీగా చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. దీంతో ఖరీఫ్-2024 పంటల బీమా బకాయిలను విడుదల చేసేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని వెల్లడించారు. ఇటీవల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసి రాష్ట్ర రైతుల సమస్యలను వివరించి, పెండింగ్ బీమా నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రం ▶ 2లో



## నిరంతరం సరికొత్త శిఖరాలకు.. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తున్నాం

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, జూలై 27)
రక్షణరంగ ఉత్పత్తుల తయారీ, వాటి ఎగుమతులు, వివిధ దేశాలతో రాజకీయ సహకారం.. ఇలా అన్నింటా మన దేశం నిరంతరం సరికొత్త శిఖరాలకు చేరుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కొద్దిరోజుల క్రితం భారత నౌకాదళంలో ప్రవేశించిన ఐఎన్ఎస్ మహేంద్రగిరి రూపకల్పన దేశీయంగానే జరిగిందని, ఆత్మనిర్భర భారత్ బలం పెరుగుతుందని చెప్పడానికి ఇది నిదర్శనమని తెలిపారు. 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మాట్లాడారు. సాహో సైనికా!; 'కొన్ని ప్రత్యేక రోజుల్ని గుర్తుపెట్టుకునేందుకు క్యాలెండర్ చూడాల్సిన పని ఉండదు. అందులో కార్గిల్ విజయ్ దివస్ ఒకటి. మన సైనికుల అసాధారణ ▶ 2లో

## అమెరికా ఆగడాలు అరికట్టేందుకు.. ప్రతిఘటనే మార్గం



(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ, జూలై 27)
లెబనాన్‌లో క్రియాశీలంగా ఉన్న హెజ్‌బొల్లాకు ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ పూర్తి మద్దతు ప్రకటించారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఆ సంస్థ చేపడుతున్న చర్యలను ఆయన కొనియాడారు. అమెరికా, ఇజ్రాయెల్‌ను ఎదుర్కోవడానికి ప్రతిఘటించడం తప్ప వేరే మార్గం లేదన్నారు. లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైనిక చర్య ఆగినప్పుడే.. అమెరికాతో ఇరాన్ సంఘర్షణ ముగుస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు హెజ్‌బొల్లా సెక్రెటరీ జనరల్ షేక్ నయీమ్, ఆ సంస్థ సభ్యులను ఉద్దేశించి ఎక్స్ వేదికగా వెల్లడించారు. దీనిని ఓ వ్యూహాత్మక ఆదేశంగా తీసుకొని, అమలు చేయాలని కోరారు. ▶ 2లో

మొదటి పేజీ తరువాయి

## రాష్ట్రంలో విద్యా సంస్కరణల పర్వం ముగిసింది...

మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యం (ఫైన్ రైస్) అందిస్తున్నామని తెలిపారు. "మీలో రాగిజావ ఎంతమందికి ఇష్టం, చిక్కీ ఎంతమందికి ఇష్టం?" అని మంత్రి సరదాగా ప్రశ్నించగా, ఎక్కువ మంది చిక్కీకే ఓటేశారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలకు 2.76 రేటింగ్ ఉన్నప్పటికీ, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు (లెర్నింగ్ అవుట్‌కమ్స్) కేవలం 0.9 శాతం రేటింగ్‌తో చాలా తక్కువగా ఉండటంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "అద్భుతమైన వసతులు, మంచి ఉపాధ్యాయులు ఉన్నా ఫలితాలు ఎందుకు రావడం లేదు? పట్టణానికి దగ్గరగా ఉన్న పాఠశాలలో ఈ పరిస్థితి ఆమోదయోగ్యం కాదు" అని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అనుమతి లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

**సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రెండూ ముఖ్యమే**

విద్యావ్యవస్థ విజయవంతం కావాలంటే సాఫ్ట్‌వేర్ (బోధన), హార్డ్‌వేర్ (వసతులు) రెండూ ముఖ్యమేనని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇంటర్మీడియట్‌లో ఉపాధి అవకాశాలు కల్పించే వొకేషనల్ కోర్సుల ల్యాబ్‌లపై దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. 340 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఫలితాల్లో గణనీయమైన మార్పు కనిపించాలని ఆదేశించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చి ఉత్సాహపరిచారు.

## శివాని మృతి నన్ను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది

ఆత్మీయులతో పంచుకోండి. ఒత్తిడిని అధిగమించి మీ కలలను నిజం చేసుకునేలా ముందుకు సాగండి. ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుంది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆమె మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి: మంత్రి లోకేశ్**

రంపచోడవరం మెగా పీటీఎంలో ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడిన శివాని మృతి తీవ్ర విషాదాన్ని నింపిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "విషయం తెలిసినప్పటి నుంచి శివాని మాటలు పదేపదే గుర్తొస్తున్నాయి. సోదరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. ఎంత కష్టమైనా పోరాడుదాం.. ఎంతటి సమస్యనైనా ఎదుర్కొందాం.. మీకు నేనున్నాను.. ఈ ప్రభుత్వం ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు.

## పీవోకేపై అయితేనే పాక్‌తో చర్చలు

నివాళులర్పించి ప్రసంగించారు. ఉగ్రవాదంతో భారత్‌ను భయపెట్టాలని చూసేవారి గతి ఏమవుతుందో ఆపరేషన్ సిందూర్ స్పష్టంగా చాటి చెప్పిందని పేర్కొన్నారు.

కార్గిల్ యుద్ధ వీరులకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో అత్యంత కఠిన పరిస్థితుల్లోనూ మన సైనికులు చూపిన తెగువ దేశానికి ఎప్పుడూ గర్వకారణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

## కూటమి ప్రభుత్వంలోనే ఉద్యోగులకు న్యాయం

ప్రాంగణం హోరెత్తింది. 11 వేల కుటుంబాలకు మేలు చేసిన కీలక జీఓలకు గుర్తుగా పనస, నేరేడు మొక్కలు నాటారు. సెల్‌ఫోన్ లైట్లను ఆన్‌చేసి ప్లకార్డులను ప్రదర్శిస్తూ.. ఉద్యోగుల జీవితాల్లో సీఎం వెలుగులు నింపారని ఆనందం వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు**

**తరతరాల భవిష్యత్తును ఆలోచించే విజనరీ**

ఎంపీ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ '2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ సాధన చారిత్రక విజయం. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉద్యోగ విరమణకు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నిబంధనల వల్ల కలుగుతున్న ఇబ్బందులను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం' అని తెలిపారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'చంద్రబాబు వంటి విజనరీ తరతరాల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారు. రాష్ట్ర భవిత, భద్రత, అభివృద్ధికి ఉద్యోగుల భాగస్వామ్యం అత్యంత కీలకం' అని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ 'చంద్రబాబు నాయకత్వంలోనే ఉద్యోగుల సంక్షేమం సాధ్యం. గతంలో 43% ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ ఇచ్చింది, ఇప్పుడు సీపీఎస్ నుంచి ఓపీఎస్‌కు అవకాశమిచ్చి సామాజిక భద్రత కల్పించింది ఆయనే. గత ప్రభుత్వ కాలం చీకటియుగం నుంచి నేడు క్రమబద్ధమైన జీతాల చెల్లింపులతో ఉద్యోగులకు మళ్లీ గౌరవం లభించింది' అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 'ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతినెలా 1న వేతనాలు అందిస్తోంది కూటమి ప్రభుత్వం. సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి' అని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీలు పి.అశోక్‌బాబు, ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ 'ఉద్యోగుల బాధను సానుభూతితో కాకుండా సహానుభూతితో అర్థం చేసుకుని చంద్రబాబు ప్రభుత్వం జీఓ 53 ద్వారా న్యాయం చేసింది' అని కొనియాడారు. భాజపా అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాశ్ నారాయణ్, ఫోరం నేతలు కేవీఎల్ శ్రీనాథ్, ఎంవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీమా బకాయిల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ అచ్చెన్నాయుడు

సానుకూలంగా స్పందించిందన్నారు. కేంద్రం నుంచి ఖరీఫ్-2024 పంటల బీమా నిధులు విడుదలైన వెంటనే అర్హత కలిగిన రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

## నిరంతరం సరికొత్త శిఖరాలకు.. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తున్నాం

శౌర్యపరాక్రమాలను ఈరోజు గుర్తు చేస్తుంది. రక్షణరంగ సాంకేతిక సామర్థ్యాల్లోనూ మనం నిరంతరం బలోపేతం అవుతున్నాం. పినాక దీర్ఘశ్రేణి రాకెట్‌ను, కుశ క్షిపణిని డీఆర్‌డీవో ఇటీవలే విజయవంతంగా పరీక్షించింది. ఈ విజయాలు మన శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల నిరంతర శ్రమను చాటుతున్నాయి. ప్రైవేటు రంగం అభివృద్ధి చేసిన తొలి రాకెట్ విక్రమ్-1 విజయవంతంగా దూసుకెళ్లడం భారతీయులందరికీ గర్వకారణం. అంతరిక్ష రంగంలో ప్రైవేటు వారినీ అనుమతిస్తే ఎలాంటి ప్రతిభ బయటకు వస్తుందనేది మా నిర్ణయంవల్ల ప్రపంచానికి తెలిసింది' అని మోదీ చెప్పారు.

**సరిహద్దు గ్రామాలను యువత సందర్శించాలి**

యువత వర్చువల్ సాధనాలపై ఆధారపడే బదులు దేశాన్ని అర్థం చేసుకునేందుకు, ప్రజల ఆకాంక్షలు తెలుసుకునేందుకు సరిహద్దు గ్రామాలను సందర్శించాలని మోదీ కోరారు. 'వికసిత్ వైబ్రెంట్ విలేజ్' (వీవీవీ) కార్యక్రమం కింద లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో 74 గ్రామాల్లో పర్యటించి వచ్చిన జెన్-జీ విద్యార్థులతో ఆదివారం ఆయన ముచ్చటించారు. సరిహద్దు గ్రామాల ప్రజలకు తమకంటే దేశమే ఎక్కువని చెప్పారు. తెలంగాణకు చెందిన భవ్య సహా పలువురు తమ అనుభవాలను ప్రధానికి వివరించారు.

## అమెరికా ఆగడాలు అరికట్టేందుకు.. ప్రతిఘటనే మార్గం

ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌కు విధేయులుగా ఉంటామంటూ హెజ్‌బొల్లా ఓ లేఖను విడుదల చేసింది. దీనిపై మొజ్తాబా తాజా సందేశాన్ని విడుదల చేశారు. "అమెరికా నిరంకుశత్వం, అణచివేత ధోరణితో ప్రపంచ దేశాలు విసిగిపోయాయి. దాని ఆగడాలను అరికట్టాలంటే ప్రతిఘటనే మార్గం" అని పిలుపునిచ్చారు.

## గొడ్డలి పార్టీ నేతలతో వేదికలు పంచుకోవద్దు

వివరించాలి. ఇదే సమయంలో ప్రజల అనుమానాల్ని నివృత్తి చేయాలి. డబ్బులున్నాయని, ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో గతంలో గొడ్డలి పార్టీ వ్యవహరించింది. కేవలం డబ్బులతోనే ప్రజాభిమానాన్ని పొందలేము" అని చంద్రబాబు తెలిపారు.స్థానికసంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలిప్రజలకు మేలుచేసేలా పాలన చేస్తున్నామని, నిరంతరం వారి అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అన్ని స్థానాల్లోనూ గెలవాలి. కూటమి పార్టీల అభ్యర్థుల విజయానికి కృషిచేయాలి. బూత్, క్లస్టర్, యూనిట్, ఇన్‌ఛార్జులు బాధ్యతతో పనిచేయాలి. మళ్లీ కూటమి అధికారంలోకి రావడం ఖాయం. అలాగని ఏమరుపాటు వద్దు. ప్రజలకు నచ్చని, వారు మెచ్చని పనులు చేయకూడదు" అని పేర్కొన్నారు. "యువత సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల్ని తెలియజేయండి. అలాగే యువతను గొడ్డలి పార్టీ ఎలా నిర్వీర్యం చేసిందో వివరించండి" అని చంద్రబాబు సూచించారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువు లోగా చట్ట పరిధిలో పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 27)

వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 130 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్ సుధాకర్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ముత్తు పదార్థాల వినియోగం వలన వచ్చే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం

**ఎస్ఐ జి సుబ్బారావు**




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)

మండల కేంద్రమైన ఉలవపాడు స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సోమవారం స్థానికులకు మత్తుపదార్థాల వినియోగము వల్ల వచ్చే అనర్థాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు ఎస్ఐ జి సుబ్బారావు, ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి సరఫరా, వినియోగం, అమ్మటం నేరమని హెచ్చరించారు. గంజాయి ఏ రూపంలో వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి ఎవరైనా తాగుతున్నట్లు, అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే ఈగల్ హెల్ప్ లైన్ నెంబర్ 1972 కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## దుద్దేల వెంకటరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి సురేష్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 27)

ఇటీవల కాలం లో రేగుమనుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోతంపల్లి గ్రామస్తులు మండల నాయకుడు దుద్దేల వెంకట రెడ్డిని అరెస్టు చేసి మార్కాపురం రిమాండ్లో ఉండగా అక్కడికి వెళ్లి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది ధైర్యంగా ఉండండి భరోసా ఇవ్వడం జరిగింది. ములక్కాత్ సందర్భంగా మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ రాచగొర్ల వెంకట పిచ్చయ్య జెడ్పిటిసి చంద్రకాంత్ నాయక్, ప్రకాశం జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వెన్నా శివకృష్ణారెడ్డి, పుల్లలచెరువు మండల సీనియర్ నాయకుడు రోసిరెడ్డి, మాజీ సర్పంచులు పాలగిరి రామాంజిరెడ్డి, గుడ్డెపోగు రమేష్, బలుసుపాట్టి నాగరాజు, మండల నాయకులు బొచ్చు వెంకటేశ్వర్‌రెడ్డి, కాసు వెంకట్‌రెడ్డి, సానికొమ్ము పుల్లారెడ్డి, తదితరులు పరామర్శించడం జరిగింది.

## పేద రోగులకు ఆపన్న హస్తం స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 27)

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, "పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ప్రతి సోమవారం జరిగే ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది , స్నేహహస్తం సభ్యులు గౌస్, మీరా మొహిద్దిన్, శివశంకర్, కిషోర్ బాబు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

**లక్షలాది సంతకాలతో కూడిన పెన్ డ్రైవ్‌లు కలెక్టర్‌కు అందజేత**

**రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్, ముఖ్యమంత్రులకు పంపాలని విజ్ఞప్తి**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

గో మాతను జాతీయ ప్రాణిగా చేయాలని కోరుతూ హిందూ సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ దేశ ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి కి లక్షలాది సంతకాలు కలిగిన పెన్ డ్రైవ్, వినతిపత్రం సమర్పించారు. గో సమ్మాన్ అభియాన్లో భాగంగా విశ్వహిందూ పరిషత్ కార్యాలయం అయోధ్య భవనం వద్ద నుండి గోమాత తో కూడి విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మార్వాడి సోదరులతో కలిసి గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ నినాదాలు చేస్తూ ర్యాలీగా ప్రకాశం భవన్ లో జిల్లా కలెక్టర్ ను కలిసి పెన్ డ్రైవ్, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత విశేష సంపర్క కో కన్వీనర్ ఇనమనమెల్లూరి సీతారామయ్యా మాట్లాడుతూ గోమాతని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ప్రతి జిల్లాలో కలెక్టర్ ద్వారా రాష్ట్రపతి, ప్రధానులకు వినతి పత్రాలు సమర్పించామన్నారు. దానికి కొనసాగింపుగా వేలాది మంది దేశ ప్రజల సంతకాలతో కూడిన పెన్ డ్రైవ్ లను జిల్లా కలెక్టర్ కి ఇచ్చామని, వారు హిందూ బంధువుల ఆకాంక్షను సంబంధిత రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రి, గవర్నర్లకు పంపుతామని తెలిపారన్నారు. గోమాత రక్షణకు చట్టాలు ఎన్నో ఉన్నా అవి నామమాత్రంగానే ఉన్నాయని, రోజు వందలాది గోవులను కబేళాలకు తరలిస్తున్నారని వాని రక్షణకు జాతీయ ప్రాణిగా ప్రకటించడమే ముఖ్య రక్షణ చర్య అని తెలిపారు. సనాతన సాధు పరిషత్ జాతీయ అధ్యక్షులు, హిందూ పరిషత్ ధర్మాచార్య ప్రముఖ్ త్రిపుర భైరవేశ్వరానంద స్వామి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని, హిందువుల మనోభావాలను గుర్తిస్తూ గోమాతను రక్షించడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. ర్యాలీలో సంతోష్, నారాయణ సింగ్, అనిల్ కుమార్, సురేష్ కుమార్, అమీరా రామ్, మోహన్లాల్, కళ్యాణ్, భరత్ సింగ్, రాజు సింగ్, రమేష్, మధు సింగ్, సుజరం మరియు విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తునుగుంట మల్లికార్జునరావు, సనాతన సాధు సంత్ పరిషత్ జాతీయ అధ్యక్షులు త్రిపుర భైరవేశ్వరానంద స్వామి, శుభోదయానంద స్వామి, విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత విశేష సంపర్క కో కన్వీనర్ ఇనమనమెల్లూరి సీతారామయ్య, వేమూరి చక్రధర పెరుమాళ్ళు, నేరెళ్ల శ్రీనివాసరావు, సుంకు రఘు, ధనిశెట్టి రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.







ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

28.07.26 మంగళవారం


## ముఖ్యమంత్రి పేదల పక్షపాతి
## మంత్రి గొట్టిపాటి రవికుమార్





(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జులై 27)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి అని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరు మండలం ఏల్చూరులో సోమవారం నిర్వహించిన 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. సామాజిక పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడంతో పాటు 'తల్లికి వందనం' ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, చేనేత కార్మికులు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా కొత్త పింఛన్లు, ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులకు ట్రూ డౌన్ ప్రయోజనం ▶మిగతా 4లో

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా
# సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు

(షణ్ముఖ వెలుగు, కొండపి, జులై 27)

- రెండేళ్లలోనే కొండపి నియోజకవర్గంలో రూ.500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు
- చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం
- ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం
- రాష్ట్రానికి గొడ్డలి పార్టీ ప్రమాదకరం
- రాష్ట్రంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు సుస్థిర కాలం ఆశీర్వదించాలి
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా కొండపి మండలం రేగులగడ్డపాలెంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమం పై మంత్రి స్వామి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని మంత్రి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. రెండేళ్లలోనే కొండపి నియోజకవర్గంలో రూ. 500 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవతో రైతులకు ప్రతి ఏటా రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. దీపం, స్త్రీ శక్తి పథకాలతో అక్క చెల్లెమ్మలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. చెప్పిన మాట ప్రకారం పింఛన్లు పెంచాం, దేశంలోనే పెద్ద మొత్తంలో పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. మెగా డిఎస్సితో 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. రాష్ట్రానికి గొడ్డలి పార్టీ ▶మిగతా 4లో







# గిద్దలూరులో బిసి బాలుర గురుకుల పాఠశాల ప్రారంభం

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి






(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 27)

గిద్దలూరు పట్టణంలోని చాణిక్య పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బిసి బాలుర గురుకుల పాఠశాలను బిసి సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎస్ సవిత, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం విజయసునీతలు కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, పూజా కార్యక్రమంలో పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, ఆధునిక సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గానికి బిసి బాలుర గురుకుల పాఠశాల మంజూరు కావడం చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన బిసి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ▶మిగతా 4లో

# భూ దోపిడీల పై సమగ్ర విచారణ జరపాలి

## పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు వినతి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 27)

మార్కాపురం రెవెన్యూ పరిధితో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు, దేవాదాయశాఖ ఆస్తులు, చెరువులు, వాగులు, కాలువలు, బఫర్ జోన్ ప్రాంతాల్లో జరుగుతున్న భూ ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ చేపట్టి ▶మిగతా 4లో

# తల్లికి వందనమా.. తండ్రికి వందనమా?

(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, జులై 27)

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఈ నెల 22వ తేదీన తల్లికి వందనం నిధులు విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే మండలంలో తల్లుల అకౌంట్‌లలో కాకుండా తండ్రుల అకౌంట్‌లలో నగదు జమ కావడం తలనొప్పిగా మారింది. అకౌంట్ యాక్టివేషన్ లేని బ్యాంకులలో నగదు జమ కావటంతో విద్యార్థుల తండ్రులు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉండగా తండ్రుల ఖాతాల్లో నగదు జమ కావటంతో బ్యాంకుల్లో అప్పు ఉంటే బ్యాంకర్లు జమ చేసుకుంటున్నారని తండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమి కర్మ రా దేవుడా అంటూ వాపోతున్నారు. తల్లికి వందనం కోసం అప్డేట్ చేసే క్రమంలో తల్లి ఆధార్‌కు బదులుగా తండ్రి ఆధార్ ఎంటర్ చేయటంతో ఈ తిప్పలు వచ్చాయంటూ వారు వాపోతున్నారు. ఈ తప్పిదం పాఠశాలలో జరిగిందా లేక విద్యాశాఖ కార్యాలయంలో జరిగిందా, సచివాలయంలో జరిగిందా అంటూ సతమతమవుతున్నారు. ఏది ఏమైనా ఇది తల్లికి వందనమా, లేక తండ్రికి వందనమా అంటూ పలువురు తండ్రులు ఏకరువు ▶మిగతా 4లో

# రోగులకు సేవలు

## షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 27)

ప్రజలకు ఉపయోగపడని ఆరోగ్య ఉప కేంద్రం అనే శీర్షికతో షణ్ముఖ వెలుగు దినపత్రికలో సోమవారం కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై వైద్యులు స్పందించారు. సోమవారం ఉదయం నుంచి ఆరోగ్య ఉప కేంద్రంను తెరచి రోగులకు సేవలు అందించారు. దీంతో పాలుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొలుకుల, చిన్న కొలుకుల, చెన్నారాయుని పల్లి గ్రామాల్లోని ప్రజలకు కనీస ఆరోగ్య వసతులు కూడా లేని పరిస్థితి ఉంది. షణ్ముఖ వెలుగు దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో వైద్యులు సోమవారం ఆరోగ్య ఉప కేంద్రాన్ని తెరచి ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ పర్యవేక్షకుడు షేక్ బాషా, ఏఎన్ఎం షేక్ అబిద, కొలుకుల ఆశా వర్కర్ సంద్రపాటి సరిత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

ప్రజలకు ఉపయోగపడని ఆరోగ్య ఉప కేంద్రం

ఎప్పుడు వస్తారో...
ఎప్పుడు వెళ్ళుతారో తెలియని
కొలుకుల ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 26)

మండలంలోని కొలుకుల ఆరోగ్య ఉప కేంద్రం ఎప్పుడు మూసివేయబడి ఉంటుందని ఈ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో ఉన్న గ్రామ ప్రజలుకు ఆరోగ్య సేవలు అందడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ ఆరోగ్య ఉప కేంద్రం పాలుట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొలుకుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఈ ఉప ఆరోగ్య కేంద్రం. ఈ ఆరోగ్య ఉప కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఐదుగురు ఆశా వర్కర్లు, సిబ్బంది ఉండేవారు. ఈ ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో కొలుకుల చిన్న కొలుకుల చెన్నారాయునిపల్లి గ్రామాల్లో ఉండేవి. గతంలో ఉన్న అధికారులు ఇక్కడ నుండి బదిలీ అయ్యి వెళ్లిపోయారని సమాచారం. కొత్తగా వచ్చిన అధికారులు ఎప్పుడు వస్తారో.... ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదని మూడు గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూసి ఎప్పుడు మూసి వేయబడుతుందని రోగులు వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు. కొత్తగా వచ్చిన అధికారులు ఎప్పుడు వస్తారో.....ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితిలో ఉన్నామని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మూడు గ్రామాలలో ఉన్న కొంతమంది బిపి, షుగర్, ఇతర వ్యాధులకు మందుల కోసం ఆరోగ్య ఉప కేంద్రానికి ఎప్పుడు వచ్చినా ఆరోగ్య ఉప కేంద్రం మూసివేయబడి ఉంటుందన్నారు. సకాలంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని తెరిచి ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది వచ్చి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ విషయం పై పాలుట్ల ఆరోగ్య కేంద్రం డాక్టర్ కోటా నాయక్‌ను షణ్ముఖ వెలుగు ప్రతినిధి వివరణ కోరగా సోమవారం నుండి ఆరోగ్య ఉప కేంద్రంలో అందరు సిబ్బంది అందుబాటులో ఉంటారని రోగులకు ఇబ్బంది లేకుండా చూస్తారని తెలిపారు.

# భూ దోపిడీల పై సమగ్ర విచారణ జరపాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మార్కాపురం వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం పరిధిలో ప్రభుత్వ భూములు, దేవాదాయశాఖ ఆస్తులు, చెరువులు, వాగులు, పంట కాలువలు, సర్వీస్ రోడ్లు వంటి ప్రజా ఆస్తులను కొందరు ఆక్రమించి, తప్పుడు సర్వే నంబర్లతో అక్రమ రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాల వల్ల ప్రభుత్వానికి కోట్ల రూపాయల నష్టం వాటిల్లడమే కాకుండా ప్లాట్లు కొనుగోలు చేస్తున్న అమాయక ప్రజలు కూడా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భ్రమర వెంచర్స్ లేఅవుట్‌కు సంబంధించి చెరువు తొట్టిని పూడ్చి రహదారి నిర్మించడం, చెరువుకు నీరు చేరే సహజ వాగును అడ్డుకోవడం, బఫర్ జోన్‌లో లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి, ఇందులో బాధ్యత వహించిన సంబంధిత శాఖల అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయశాఖ భూముల ఆక్రమణలు, నిషేధిత భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టి బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని, ప్రభుత్వ భూములు, చెరువులు, వాగులు, నీటి వనరులను పరిరక్షించి నూతన జిల్లా కేంద్రమైన మార్కాపురం ప్రతిష్ఠను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ ఆలీబేగ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్కే సలీమ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారు శ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ ఇన్‌చార్జి బట్టగిరి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనమా..తండ్రికి వందనమా?

పెడుతున్నారు. ఈ విషయమై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించి బ్యాంకర్లు తల్లికి వందనం నగదు అప్పుల్లో జమ చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

# గిద్దలూరులో బిసి బాలుర గురుకుల పాఠశాల ప్రారంభం



ఉన్నత స్థాయికి ఎదగడానికి అవకాశం కలుగుతుందన్నారు. బీసీ గురుకుల బాలురు పాఠశాల కొరకు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ విజయ సునీతని కోరగా సానుకూలంగా స్పందించి కలెక్టర్ తగు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తించి బీసీ బాలుర గురుకుల పాఠశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పేదల పక్షపాతి మంత్రి గొట్టిపాటి రవికుమార్



కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి అన్నారు. నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా కోసం కొత్త సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాల మార్పిడి చేపడుతున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ వినియోగం పెరిగిందని, రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు చేపట్టాలని సూచించారు. అనంతరం ఏల్చూరు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.1.60 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను, ఏల్చూరు-సజ్జాపురం మధ్య రూ.2.50 కోట్లతో నిర్మించిన బీటీ రహదారిని, రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులు, సైడ్ డ్రైన్లను ప్రారంభించారు. ఏల్చూరు ఎస్టీ కాలనీలో 93 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి, మరో 30 మందికి త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు.



## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు

ప్రమాదకరం, రాష్ట్రంలో అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు సుస్థిర కాలం ఆశీర్వదించాలని మంత్రి స్వామి కోరారు.

# రెండేళ్లలో అంచనాలకు మించిన అభివృద్ధి సంక్షేమంలోనూ ముందున్నాం

### ఉలవపాడులో ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

### రాబోయే మూడేళ్లలో సమస్యలన్నీ తీర్చేలా ప్రణాళిక

### కూటమి ప్రభుత్వంలో ఉలవపాడు పంచాయతీకి కేటాయించిన నిధులు రూ.204 కోట్లు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)**

రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం పై ఉలవపాడు పంచాయతీలోని వరిగచేను సంఘం ఎస్టీ కాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కూటమి పార్టీల నేతలతో కలిసి 60 ఇళ్లకు స్వయంగా వెళ్లి , ఈ రెండేళ్లలో అభివృద్ధి సంక్షేమ వివరాలను స్థానికులకు తెలియజేశారు. వివరాలతో కూడిన కరపత్రాలు అందించారు. సుమారు 3 గంటల సేపు కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రతి ఇంటికి ఏయే సంక్షేమ పథకాలు అందుతున్నాయో తెలుసుకున్నారు. పథకాలు అందడం లేదని ఎవరైనా ఫిర్యాదు చేస్తే అందుకు కారణం ఏమిటో అధికారుల ద్వారా తెలుసుకుని, పరిష్కార మార్గాలు సూచించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు పలువురు వృద్ధులతో ఆప్యాయతతో మాట్లాడి క్షేమ సమాచారాలు తెలుసుకోవడంతో పాటు ఆర్థిక సహాయాలు అందించారు. కాలనీలో రెండు బజార్లలో సిసి రోడ్లు, ఒక రోడ్డులో డ్రైనేజీ కాలువ నిర్మించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను కోరారు. అలాగే కొంతమందికి రేషన్ కార్డులు, పింఛన్లు కొత్తగా మంజూరు చేయాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. ఈ రెండేళ్లలో ఉలవపాడు పంచాయతీలో రూ.2.58 కోట్లతో సిసి రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టుల నిర్మాణం, స్మశానాల అభివృద్ధి, గోకులం షెడ్లు, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం, పైపులైన్లు ఏర్పాటు, కుమ్మరిపాలెం నుంచి కొల్లూరుపాడు ఎస్సీ కాలనీల వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.80 లక్షల రూపాయలతో వేణుగోపాల స్వామి ఆలయానికి నూతన రథం చేయించామని చెప్పారు. ఇక ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, డ్వాక్రా మహిళలకు రుణాలు, తల్లికి వందనం, దీపం పథకం, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్ల సేవలో, ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి సంక్షేమ పథకాలకు రూ.201.36 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. ఇవన్నీ రెండేళ్లలో సాధించిన ఘనత అని, రాబోయే మూడేళ్లలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వెల్లడించారు. ఇంటింటి ప్రచార సమయంలో కాలనీవాసులు వ్యక్తిగతంగా, అభివృద్ధి కోసం చెప్పిన సమస్యలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్వయంగా నోట్ చేసుకున్నారు. వీలైనంత త్వరలో వీటిని పరిష్కరిస్తామని చెబుతూ అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ బెల్లం కృష్ణమోహన్, కో కన్వీనర్ గంటా కృష్ణ, యూనిట్ ఇన్చార్జి చింతల సింగయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు యాటగిరి ప్రసాద్, కాలనీ నాయకులు పసుపులేటి రాము, యాటగిరి రమణయ్య మాలికల మహేష్ శ్రీహరి రాపూరి శ్రీనివాసులు, ఏఎంసీ డైరెక్టర్ అమ్మనబ్రోలు మాధవ, నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శులు మద్దసాని మహేంద్ర, దార్ల యలమందమ్మ, పార్టీ నేతలు బొడ్డు ప్రసాద్, అమ్మనబ్రోలు రమేష్, అంచుపోగు వాసు, షేక్ కరీం, డాక్టర్ పవన్, ప్రభావతమ్మ, కందగడ్ల బ్రహ్మయ్య, మార్టూరి కోటేశ్వరరావు, అన్ని గ్రామాల అధ్యక్షులు, వివిధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.





# ఇంటింటికీ తెలుగుదేశం ప్రజల వద్దకు ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 27)**

మండలంలోని ఆమనిగుడిపాడు గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి వెళ్లి పార్టీ కరపత్రాలను అందజేస్తూ, తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల కాలంలో ఆమనిగుడిపాడు గ్రామంలో అమలైన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించి, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, ఆమనిగుడిపాడు గ్రామ పార్టీ నాయకులు గాలేయ్య, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఐ జీవి చౌదరి జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, చిలకలూరిపేట, జులై 27)**

ఎస్ఐ జీవి చౌదరి జన్మదిన వేడుకలను సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆయన మిత్ర బృందం, స్థానిక పట్టణ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఎస్ఐ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విధి నిర్వహణలో ఎస్ఐ అందిస్తున్న సేవలను నాయకులు కొనియాడారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన ఎంఈఓ శ్రీనివాసులు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 27)**

మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో గల లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి టి శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పిల్లలతో పాటు భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల విద్యా సామర్థ్యాలు పరిశీలించారు. పిల్లల హాజరు, ఎం డిఎం రిజిస్టర్లు, పాఠశాలలోని అన్ని రికార్డులు, రిజిస్టర్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పంపిణీ రిజిస్టర్లు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## 29న ఆదిత్యలో సినారె 95వ జయంతి వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)**



ఈ నెల 29న స్థానిక ఒంగోలులోని బాలాజీరావు పేటలో పోలేరమ్మ గుడి ప్రక్కన ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం సాయంత్రం 4.30 గంటలకు కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ తెలుగు కవి, సాహితీవేత్త, తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవలందించిన జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, తెలుగు చలన చిత్ర రంగము గర్వపడేలా అద్భుతమైన పాటలు రాసి, సినారెగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ సింగిరెడ్డి నారాయణరెడ్డి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు, ఆదిత్య డిగ్రీ కళాశాల ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ నూనె అంకమ్మరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు, కవులు, రచయితలు, కళాకారులు, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సినారెకు నివాళులు అర్పిస్తారని తెలిపారు.

## పీజీఆర్ఎస్‌కు 286 అర్జీలు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 27)**

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిస్కార వేదిక కార్యక్రమానికి 286 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించి 134, ఇతర సమస్యల పై 152 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వీడి పని చేయాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యల పరిస్కారం తక్కువ గా ఉందని వీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటి నుంచైనా జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా అందరు అధికారులు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం, కనిగిరి ఆర్డీవోలు వెంకట శివరామిరెడ్డి, అజయ్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ ఇంచార్జి అధికారి బాలాజీ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ షాహీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మైక్రో ఫైనాన్స్ సంస్థల ఏజెంట్ల దారుణాలు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

ప్రకాశం జిల్లాలోని ఉలవపాడు, కరేడు, కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు మండలాల్లో మైక్రో ఫైనాన్స్ సంస్థల ఏజెంట్లు దారుణాలకు ఒడిగడుతున్నారాని, అప్పు తీసుకున్న యానాది సామాజిక వర్గానికి చెందిన వారి ఇళ్లకు బోర్డులు పెట్టడం, తాళాలు వేయడంతో పాటు మహిళలను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరు చిన పెంచలయ్య యానాది ఆరోపించారు. స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈ రౌడీ ఏజెంట్ల వేధింపులు తాళలేక బాధితులు తమ ఇళ్లను, కాలనీలను వదిలి భయంతో పారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణమైన పరిస్థితుల పై జిల్లా కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి యానాదులను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని వేధింపులకు గురిచేస్తున్న మైక్రో ఫైనాన్స్ ఏజెంట్ల పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కల్లూరు పెంచలయ్య డిమాండ్ చేశారు.

# జార్జి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాంకు ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 27)

స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్‌సీసీ, ఎస్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రత్న మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సంధర్భంగా అయనకు ఘన నివాళి అర్పించారు. కళాశాల నందలి అబ్దుల్ కలాం భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహానికి విద్యాసంస్థల టెక్నికల్ అడ్వైజర్, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు తమ సందేశంలో భారత అణు వైజ్ఞానిక రంగాన్ని, క్షిపణుల పరిజ్ఞానాన్ని ఖండాంతరాలకు చాటిచెప్పిన మిస్సైల్ మ్యాన్, భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం అని, ఆ మహానీయుని అడుగు జాడలలో నడవడానికి పునరంకితం అవ్వాలని పిలుపు నిచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, డీన్ అడ్మిషన్స్ డేనియల్, ఎన్‌సీసీ పీవో సురేష్ కుమార్, ఎన్‌సీసీ ఎఎన్‌వో కల్నల్ అనిల్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బందితో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# దోసకాయల దొంగను విద్యాశాఖ కార్యదర్శిగా నియమించడం బిజెపి నీతిమాలిన చర్య

**విద్యాశాఖలో ప్రక్షాళన అంటే ఇదేనా?**
**విద్యార్థుల పై దాడికి నైతిక బాధ్యతగా ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలి**
**కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి**
**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 27)



కేంద్ర విద్యా శాఖ కార్యదర్శిగా దోసకాయల దొంగను కేంద్ర ప్రభుత్వం నియమించడం దుర్మార్గమైన చర్యని, ఇది విద్యాశాఖను పూర్తిగా అవినీతికి విద్యావ్యవస్థ వినాసానికి దారితీస్తుందని, ఇప్పటివరకు విద్యాశాఖ కార్యదర్శిగా ఉన్న వినీత్ జోషి స్థానంలో దోసకాయల దొంగ అయినా నరేష్ పాల్ గంగ్వార్ ను నియమించడం విద్యాశాఖలో అవినీతిని ప్రోత్సహించడమేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. 1994 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి గంగ్వార్ గతంలో నిర్వహించిన పలు శాఖలలో పెద్ద ఎత్తున అవినీతి ,అక్రమాలకు పాల్పడ్డారని, ఆయన పశుసంవర్ధక శాఖ కార్యదర్శిగా ఉన్నప్పుడు జైపూర్లో అరుదైన దోసకాయ పంటల సాగుకు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని తన కుటుంబ సభ్యుల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకున్నారని అలాంటి వ్యక్తికి విద్యాశాఖను అప్పగించడం దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్లు అవుతుందని సైదా తీవ్రంగా విమర్శించారు. వేలాది మంది విద్యార్థులు, యువకులు, విద్యావ్యవస్థలో, పరీక్షలు నిర్వహణలో అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమిస్తుంటే తిరిగి అవినీతి అధికారులను, దోపిడీ దొంగలను విద్యాశాఖ కార్యదర్శిగా నియమించడం నీతిమాలిన చర్యని విద్యావ్యవస్థలో అవినీతికి ఇది పరా కాష్ట అని అన్నారు. పరీక్షా విధానంలో సంస్కరణ నిమిత్తం ఒక హైపర్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నామని ప్రధాని మోడీ చెప్పడం ఒక డ్రామా అని సైదా అన్నారు. 12 సంవత్సరాల మోడీ పాలనలో 152 పేపర్ లీకేజీలు మూలంగా ప్రధాని మోడీ పరపతి ఇమేజ్ డ్యామేజీ అయిందని దాన్ని బాగు చేసుకునేందుకు ఇది మోడీ చేస్తున్న హై పవర్డ్ ప్రయత్నమని సైదా అన్నారు. 2024 జూన్ నెలలో నీట్, పలు పరీక్ష పత్రాలు లీకైన సందర్భం లో మోడీ ప్రభుత్వం డాక్టర్ కే. రాధాకృష్ణ నేతృత్వంలో హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసిందని ఆ కమిటీ ఇచ్చిన 101 సిఫారసులను మోడీ ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిన అందని అందువలన ఇలాంటి పరిస్థితులు దాపురించా యని సైదా నిశితంగా విమర్శించారు. విద్యార్థులపై పిల్లెట్ గన్స్ ప్రయోగించి ఆటవిక దాడికి పాల్పడిన పోలీస్ చర్యకు నైతిక బాధ్యతగా దేశ ప్రధాని మోడీ విద్యార్థులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, హోం శాఖ మంత్రి జరిగిన ఈ దాడికి బాధ్యతగా అమిత్ షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని సైదా అన్నారు. తీవ్రవాదుల పై ప్రయోగించే పిల్లెట్ గన్స్ ఉపయోగించి విద్యార్థినీ, విద్యార్థుల శరీరాలను చిద్రం చేసిన పిల్లెట్ గన్స్ ప్రయోగానికి ఎవరో అనుమతించారో తేల్చాలని, విద్యార్థులను ఆడబిడ్డలను లాటిలతో కర్కశంగా మోదిన వారు మఫ్టీలో ఉన్న పోలీసుల లేక బిజెపి వాలంటీర్ల నిగ్గు తేల్చాలని సైదా అన్నారు. భారీ బలగాల మోహరింపుకు ఎవరు అనుమతించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు సమాధానమివ్వాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ సైదా అన్నారు.

# గిద్దలూరులో ఇంటింటికీ కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాల ప్రచారం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 27)

గిద్దలూరు పట్టణంలోని 2వ వార్డు రాజానగర్ కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ వార్డులో బీసీ సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, జౌళి, వస్త్ర పరిశ్రమలశాఖ మంత్రి ఎస్ సవిత, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కలిసి "కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి స్థానిక మహిళలు సాగర స్వాగతం పలుకుతూ హారతి ఇచ్చి శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు మంత్రి ఎస్ సవిత, ఎమ్మెల్యేతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలను అందజేస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికీ చేరేలా అవగాహన కల్పిస్తూ, ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. గత ప్రభుత్వంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో తెలుపుతూ మరోసారి అలాటి మాయ మాటలకు లోబడకుండా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో సుభిక్షంగా ఉండాలని అందుకు మీరు అందరూ సమిష్టిగా కృషి చేసి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగాలని తెలిపారు. అలాగే ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలిచి, తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






# కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారు

**ఇంటింటి ప్రచారంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 27)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి "2 ఏళ్ల కూటమి పాలన-సంక్షేమం, అభివృద్ధి" కార్యక్రమం మార్కాపురం పట్టణంలో 12వ వార్డులో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వం కంటే సంక్షేమాన్ని మిన్నగా అమలు చేస్తున్నామని, ఇక అభివృద్ధి విషయానికొస్తే ఈ ప్రాంతానికి ఇప్పటికే ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించామని, సెప్టెంబర్‌లో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని ఇస్తామని, రూ.200 కోట్లతో మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీలకు ఇంటింటికి త్రాగునీటి పైప్ లైన్ కనెక్షన్‌లు ఇస్తామని, రూ.1290 కోట్లతో నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని గ్రామాల్లో ఇంటింటికి త్రాగునీటి పైప్ లైన్ కనెక్షన్ లు ఇస్తామని, హార్టికల్చర్ హబ్ ద్వారా ఈ ప్రాంతంలో పండ్ల తోటలను అభివృద్ధి చేసి రైతులకు లక్షల్లో ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రచించామని, హార్టికల్చర్ హబ్ ద్వారా వచ్చే రెండు సంవత్సరాల నియోజకవర్గంలోని గ్రామాలకు 80 బీటీ రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దీని ద్వారా గ్రామాల మధ్య కనెక్టివిటీ పెరిగి రవాణా మరింత సులభతరం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పై ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ఒక వైసిపి పని అయిపోయినట్లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇంచార్జ్‌లు, బూత్ ఇన్చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.



# 'మీకోసం' అర్జీలను పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ పి రాజాబాబు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

'మీకోసం' అర్జీల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి వచ్చిన అర్జీలను పరిష్కరించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. సోమవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన ' మీకోసం ' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్‌ఓ పి వెంకటరమణ, డిప్యూటీ కలెక్టర్ శ్రీధర్‌రెడ్డి, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి మాధురి, డిపిఓ అనుపమ, తదితర అధికారులతో కలిసి ప్రజల నుంచి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 308 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఈ అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీదారులు లలో సంతృప్తి స్థాయిని పెంచే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. మీకోసం ' అర్జీలకు పరిష్కారం, ఐ.వి.ఆర్.ఎస్. ఫోన్ కాల్స్ లో సానుకూల ప్రజాభిప్రాయం పెంపు కోసం ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నందున అధికారులు కూడా ఇదే స్ఫూర్తితో మరింత చురుకుగా పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ' మీకోసం ' అర్జీలకు సకాలంలో సహేతుక పరిష్కారం చూపాలని ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సంబంధిత అంశాలను ఎప్పటికప్పుడు పరిష్కరించి వివరాలను అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా అధికారి తమకు వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్-ఎల్ఏ పోకుండా చూడాలని చూడాలన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు ట్రై సైకిళ్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అందజేశారు. తొలుత లుగు వచ్చిన దివ్యాంగుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థుల పై కేంద్ర ప్రభుత్వ దాడి



- ▶బిజెపి నిరంకుశానికి పరాకాష్ట
- ▶88 సార్లు పేపరు లీకేజ్ చేసిన కేంద్రం
- ▶విద్యను కాషాయీకరణ చేయాలని చూస్తోంది
- ▶ధర్మేంద్ర ప్రధాన్ స్థానంలో ఆర్ఎస్ఎస్ నేత
- ▶ప్రహ్లాద్ జోషిని నియమించటం దుర్మార్గం
- ▶సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)**

విద్యను కాషాయీకరణ చేస్తూ, 88 సార్లు పరీక్షల పేపర్ కి పాల్పడిన కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద యువత రోడ్ ఎక్కి చేపట్టిన ఆందోళన ఫలితంగానే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని, ఇది విద్యార్థుల విజయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై విద్యార్థులు పోరాడి సాధించిన విజయ కార్యక్రమం సందర్భంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జంగాల అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి దేశంలో అధికారంలోకి వచ్చిన తర్వాత లౌకికవాదానికి అద్దం పట్టేటువంటి మన విద్యా వ్యవస్థను నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ ను విద్యావ్యవస్థలోకి చొప్పించి దేశ విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఎనిమిది 88 సార్లు పరీక్షల పేపర్ లీకేజ్ జరిగిందని పేర్కొన్నారు. దానికి పలాకాస్తే నీట్ పేపర్ లీకేజీ అని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ తర్వాతే దేశంలోని విద్యార్థులంతా ఏకమై పోరాటాలు చేస్తుంటే మరోపక్క 15 మంది విద్యార్థులు మనస్తాపప్పంతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశంలోని యువతను మొత్తం ఏకం చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ ఆలోచన విధానంతో, భగత్ సింగ్ విప్లవస్ఫూర్తితో, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ విద్యార్థులు యువజనలు పెద్ద ఎత్తున జంతర్ మంతర్ వద్ద పోరాటం నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ గుండాలు పోలీసు వేషాలలో వచ్చి రాఖీలకు మేకులు కొట్టి, విద్యార్థులకు రక్తం వచ్చేలా కొట్టారని, రక్తం ఏరులై పారుతున్న పోరాటం ఎక్కడ ఆగలేదని అన్నారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష, విద్యార్థి యువజనుల పోరాట ఫలితం, కాంగ్రెస్, వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. ఆయన స్థానంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి గా తీసుకువచ్చిన ప్రహ్లాద్ జోషి కూడా ఆర్ఎస్ఎస్ నాయకుడే అని గుర్తు చేశారు. వీరంతా ఒకే తానులోని గుడ్డ ముక్కలే అన్నారు. ప్రహ్లాద్ జోషి కూడా వెంటనే రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులు చేపట్టి పోరాడి సాధించిన విజయం చారిత్రాతకమన్నారు. ఇది విద్య ను సంస్కరించటం దేశానికి అవసరమన్నారు. విద్యార్థులకు ఎన్టిఏ విధానం రద్దు చేయాలని, ఎన్ ఈ పి విధానం ఉపసంహరించు కోవాలని కోరారు. అనేక రాష్ట్రాలు ఎన్ టి ఏ రద్దు చేసుకునేలా ఆయా రాష్ట్రాలకు అధికారం ఇవ్వాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు.

విద్యార్థి ఉద్యమానికి సిపిఐ గా తమవంతు పూర్తి సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. నీట్ పేపర్ లీకేజీ సందర్భంగా మరణించిన విద్యార్థులందరికీ సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కరుణానిధి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం విజయ, సిపిఐ కొండేపి నియోజకవర్గం నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తేరాతేజీ పండుగలో పోలీసుల సేవలు అభినందనీయం

### భక్తుల భద్రతకు ప్రత్యేక బందోబస్తు
### తాగునీరు, వైద్య శిబిరం సేవలు అందించిన పోలీసులు









**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 27)**

కంభంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కంభం చెరువు కట్టపై నిర్వహించిన తేరాతేజీ పండుగ సందర్భంగా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టింది. సర్కిల్ సిబ్బందిని వివిధ డ్యూటీ పాయింట్లలో మోహరించి, పండుగ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పండుగలో భాగంగా నూతన వధూవరులు చెరువులో వివాహ హారాలు నిమజ్జనం చేసే కార్యక్రమం సురక్షితంగా జరిగేలా చెరువులో రక్షణ బృందం, నైపుణ్యం కలిగిన ఈతగాళ్లు, అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించారు. అలాగే ప్రజలకు ఎప్పటికప్పుడు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కంభం పోలీసులు భక్తుల కోసం ఉచిత తాగునీటి కేంద్రం మరియు వైద్య సహాయ శిబిరం ఏర్పాటు చేసి సేవలందించారు. పోలీసుల ముందస్తు చర్యలు, ప్రజల పట్ల చూపిన సేవాభావాన్ని భక్తులు అభినందించారు.

## రోడ్డుకు ఇరు వైపుల మొక్కలు నాటాలి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 27)**

కనిగిరి మోడల్ స్కూల్ వెళ్లే గార్ల పేట రోడ్డు లో గల ఆర్చ్ నుండి మోడల్ స్కూల్ వరకు సిమెంట్ రోడ్డు కి ఇరువైపులా మొక్కలు నాటించవలసిందిగా కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ వారు కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ కి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ పందిటి మోహన్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఆర్చ్ వద్ద నుండి స్కూల్ వరకు సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా మొక్కల నాటి వాటికి రక్షణ కొరకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పించవలసిందిగా కోరినట్లు తెలిపారు. అందుకు కమిషనర్ త్వరలోనే ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ వారికి లెటర్ పంపించి మొక్కలు తెప్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు వేణుగోపాల్, జెర్మియా, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## రామాయపట్నం పోర్టు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

### రామాయపట్నం పోర్టులో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి
### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్ డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 27)**

మండల కేంద్రంలో సోమవారం సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ, అఖిలభారత రైతు కూలీ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఎస్ సాగర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కాలంలో ద క్షణ భారతదేశంలో రామాయపట్నం సముద్రతీరంలో భారీ నవకాశ్రయం చారిత్రకంగా కొనసాగింది. అనంతర కాలంలో నౌకాశ్రయం మరుగున పడింది. తిరిగి రామపట్నంలో పోర్టు నిర్మాణం చేయాలని దశాబ్దాలు తరబడి ప్రజలు పోరాటాల ఫలితంగా రామాయపట్నంలో పోర్టు శంకుస్థాపన జరిగి 5,000 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో పోర్టు నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పటికే 80 శాతం రామాయపట్నం పోర్టును ప్రైవేటీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చేసింది. పోర్టు మొదటి దశ పూర్తయ్యే దశ లో నాలుగు బెర్త్ లను ప్రైవేటీకరిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉసంబరించుకోవాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సి ఎస్ సాగర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రామాయపట్నం పోర్టుకు రామాయపట్నం, శాలిపేట, తదితర గ్రామాల ప్రజలు రైతులు తమ భూములను, ఇళ్లను త్యాగం చేసి పోర్టు నిర్మాణం కోసం ఇచ్చారు. పోర్టు నిర్మాణం జరిగితే తమ బ్రతుకులు బాగుపడతాయని తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. స్థానిక గ్రామాల ప్రజలకు, యువతకుఉపాధి కల్పించకుండా ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన వారికి ఉపాధి కల్పించడం అత్యంత దుర్మార్గమైన చర్యని ఆవేదన వ్యక్తం చేశారు. అందువలన ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రామయపట్నం పోర్టు ప్రైవేటు టీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, పో ర్టులో స్థానికయువకు లకు ఉపాధి కల్పించాలని లేనియెడల పోర్టును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని ప్రజా ఉద్యమం చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐయఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కే నాంచార్లు, జిల్లా నాయకులు చలంచర్ల వెంకటేశ్వర్లు, సిహెచ్ అలెగ్జాండర్, ఆర్ ఆశీర్వాదం, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలింతలకు పోషణ్ అభియాన్ యూనిట్లు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జూలై 27)**

మండలంలోని ఉప్పుటూరు గ్రామంలోని సబ్ సెంటర్ నందు సోమవారం జరిగిన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల మరియు బాలింతలకు పోషణ్ అభియన్ యూనిట్లు పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ హోమియో వైద్యులు, జిల్లా ఆటిజం ఆయుష్ సెల్ నోడల్ అధికారి డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో పోషణ సరిగా లేకపోవడం వల్ల తల్లిలో రక్తహీనత, థైరాయిడ్, షుగర్, బీపి, పిండం ఎదుగుదలలో లోపాలు (బ్రెయిన్, స్పైనల్ కార్డ్ సమస్యలు, థైరాయిడ్, షుగర్), అలాగే బాలింతల్లో పాలు సరిపడా రాకపోవడం, డెలివరీ తర్వాత మానసిక డిప్రెషన్కి గురవడం, అధిక రక్తస్రావం వంటి అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, కావున సరైన పోషణను అందించే నేపథ్యంలోనే ప్రభుత్వం పోషణ అభియాన్ కిట్ల పంపిణీ చేస్తుందని చెబుతూ, వాటిలో ఉన్నటువంటి వివిధ రకాల ఆహారాల పదార్థాల పోషక విలువలను గూర్చి వివరించి, గర్భిణీలు మరియు బాలింతలు తమ ఆరోగ్యం కోసం పోషణతో పాటు, రోజుకు కనీసం అరగంట సేపు వ్యాయామం లేదా వాకింగ్ చెయ్యాలని, రోజుకు కనీసం 8 గంటలపాటు నిద్ర పోవాలని, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను సంపాదించాలని, శరీరంలో నీటిశాతం తగ్గకుండా రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీళ్లను గంటకు ఒకసారి అన్నా తాగాలని, పిల్లల ఆరోగ్య భవిష్యత్తు తల్లి చేతుల్లోనే ఉంటుందని, కావున వారు ఆరోగ్యంగా ఉండాలంటే మొదట మీరు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని చెబుతూ జాగ్రత్తలను సూచించారు. అనంతరం గ్రామ పెద్దలు మరియు వైద్య సిబ్బందితో కలిసి 30 మందికి పోషణ అభియాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు విజయలక్ష్మి, రత్నమాల, ఎంఎల్‌హెచ్‌పి శృతి, ఆశా వర్కర్లు మేరీ, రత్నకుమారి, గ్రామ పెద్దలు పాలేరు సుబ్బయ్య, పాలేరు శ్రీనివాసరావు, షేక్ బాజీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం కార్యక్రమానికి 65 ఫిర్యాదులు

### ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో
### 'మీ కోసం' కార్యక్రమం నిర్వహణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)**

ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కారించుటయే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డీఎస్పీ బాలమురళి కృష్ణ ,పోలీస్ అధికారులు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో "మీకోసం" నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరితగతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, ఇతర సమస్యల పై ప్రజలు ఫిర్యాదులు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా సమర్పించవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ వై శ్రీహరి, అద్దంకి టౌన్ సిఐ సుబ్బరాజు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.








# కనిగిరి సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పనితీరు పై సమీక్ష సమావేశం

**మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు**

**పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**

**చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలి**

**డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ పై కఠిన చర్యలు**

**ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలి**

**ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం చేయాలి**

**అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**మార్కాపురం జిల్లా పోలీస్ శాఖ ప్రజా భద్రత, సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేస్తోంది**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 27)**

కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, చట్టాల సమర్థవంతమైన అమలుపై జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సోమవారం కనిగిరి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐలు, ఎస్‌ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ (యూఐ) కేసుల పరిష్కారం, నూతన చట్టాల అమలు, మాదకద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఎస్పీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ నాణ్యమైన విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ను ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక,



అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, వాటిని అరికట్టాలని సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, వారిని బైండ్ ఓవర్ చేయాలనీ, బైండవర్ ఉల్లఘించిన వారిపై తగ్గ చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయాలు, ప్రార్థన మందిరాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, ప్రత్యేక నిఘా కూడా ఉంచాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రతి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, చట్టాలు, శిక్షలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా వ్యాప్తంగా కుంభాకార దర్పణాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, జాతీయ రహదారి పైకి ప్రవేశించే ముందు వాహనదారులు తప్పనిసరిగా వాహనాన్ని ఆపి ఇరువైపులా పరిశీలించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. కొత్త క్రిమినల్ చట్టాల అమలు పై ప్రత్యేక దృష్టి సారించి, కేసుల దర్యాప్తు, స్టేషన్ రికార్డుల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను ఆదేశించారు. కనిగిరి సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో యూఐ, ప్రాపర్టీ, మిస్సింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు, నేర నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇన్‌ఛార్జి డీఎస్పీ పి శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, పామూరు సీఐ వినోద్ కుమార్, కనిగిరి ఎస్ఐ సందీప్, సబ్ డివిజన్ ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





# రెండేళ్ల నమ్మకం.... ఇంటింటికీ కూటమి పాలన

**పర్చూరు నియోజకవర్గంలో ఉత్సాహంగా సంక్షేమం, అభివృద్ధి పై నేతల ప్రచారం**



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 27)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ చేపట్టిన 'రెండేళ్ల నమ్మకం–సంక్షేమం, అభివృద్ధి' ఇంటింటి ప్రచార కార్యక్రమం పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఆయా మండలాలు, గ్రామాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన 'రెండేళ్ల నమ్మకం–సంక్షేమం, అభివృద్ధి' సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, ప్రజలకు అందించిన సేవలపై వివరించి, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోదీ భోగాపురం పర్యటనను విజయవంతం చేయండి

**ఎచ్చెర్ల ముఖ్య నేతలతో ఎమ్మెల్యే ఏలూరి సమీక్ష**



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జులై 27)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఘనస్వాగతం పలికి, ఆయన సభను విజయవంతం చేసేందుకు కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం ఎచ్చెర్ల నియోజకవర్గ ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు ఎన్.ఈశ్వర్, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. ఆగస్టు 1న ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం (భోగాపురం ఎయిర్‌పోర్ట్) ప్రారంభోత్సవ సభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను నేతలు ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై సమగ్రమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ నిమిత్తం ప్రైవేట్ స్థలాలను ముందుగానే గుర్తించి, తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం కేవలం ఒక మౌలిక సదుపాయం మాత్రమే కాదని, ఉత్తరాంధ్ర ప్రాంత భవిష్యత్తును మలుపు తిప్పే ప్రాజెక్టు అని ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా వివరించారు. ఈ విమానాశ్రయం రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, పరిశ్రమలు, పర్యాటకం, రియల్‌ఎస్టేట్ రంగాలకు ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరడమేనని అభివర్ణించారు. విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, యువతకు ఉద్యోగ, ఉపాధి మార్గాలు విస్తృతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ పర్యటన ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కానుండగా, ఆయనకు స్వాగతం పలికేందుకు 13 వేల మంది బాలికలతో అరకు ధీంసా గిరిజన నృత్య ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు సమావేశంలో వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని, స్థానిక నేతలంతా ఏర్పాట్లలో పూర్తిస్థాయిలో నిమగ్నం కావాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ప్రత్యేక 'పోలీస్ మీకోసం' కార్యక్రమానికి విశేష స్పందన

## కనిగిరి, పరిసర ప్రాంతాల ప్రజల నుంచి పిర్యాదులు

**మీ కోసం కార్యక్రమానికి 59 ఫిర్యాదులు**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 27)**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు సోమవారం కనిగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. అనంతరం వారితో ముఖాముఖిగా మాట్లాడి, సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని, ప్రతి ఫిర్యాదును చట్టపరిధిలో పరిశీలించి, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. అందిన ప్రతి ఫిర్యాదు పై ప్రత్యేక దృష్టి సారించి, చట్టప్రకారం సమగ్ర విచారణ నిర్వహించి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ పై నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యల వివరాలను రిపోర్ట్ పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పోలీసు వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో 'మీ కోసం' ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనిగిరి పట్టణం, పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మార్కాపురంలోని జిల్లా పోలీసు కార్యాలయానికి దూర ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. ప్రజాఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి పూర్తి స్థాయి విచారణ జరిపి సత్వర న్యాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక మీకోసం కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేదింపులు, భూ, ఆస్థి వివాదాలు, ఇతర సమస్యల పై ఫిర్యాదులు అందాయి. అదే విధంగా సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం ఓఎస్డి (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా నిర్వహించిన మీకోసం కార్యక్రమంకు 34 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో కనిగిరి ఇంచార్జ్ డిఎస్పీ పి శ్రీధర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, పొదిలి సీఐ రాజేష్ కుమార్, పామూరు సీఐ వినోద్ కుమార్, కనిగిరి ఎస్‌ఐ సందీప్,





# గిద్దలూరుకు విద్యుత్ డివిజనల్ కార్యాలయం మంజూరు

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 27)**



గిద్దలూరులో నూతన విద్యుత్ ఆపరేషన్ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గిద్దలూరు ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ డివిజనల్ కార్యాలయం మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్కు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరుకు ప్రత్యేక విద్యుత్ డివిజనల్ కార్యాలయం ఏర్పాటు కావడంతో రైతులు, గృహ మరియు వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు మరింత వేగంగా, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా, ఇతర సమస్యల పరిష్కారంలో జాప్యం తగ్గి, స్థానికంగానే సమస్యలను పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు.

# కందుకూరు టీడీపీ ఆఫీసులో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 27)**

కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం 11వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. శాస్త్రవేత్తగా అంతరిక్ష రంగంలో వెలకట్టలేని సేవలు అందించారని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, ముస్లిం మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, వార్డు అధ్యక్షులు షేక్ ఖలీల్, ఆల్ బాషా, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ అహ్మద్, ఉపాధ్యక్షుడు సయ్యద్ నసీర్, నాయకులు గౌస్ బాషా, ఖాదర్, జియావుద్దీన్, బాబు, నాగూర్, నజీర్, నాయబ్ రసూల్, ఖుద్దూస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికే స్ఫూర్తిగా 'స్టార్ట్ అప్ కడప' జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ పనుల పురోగతి పై సమీక్ష

(షణ్ముఖ వెలుగు, కడప, జూలై 27)



యువతలో ఆవిష్కరణలు, పారిశ్రామిక స్ఫూర్తిని పెంపొందించి, ఉద్యోగాలు వెతికే స్థాయి నుంచి ఉద్యోగాలు సృష్టించే స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప"



ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవనుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో.. పి-4 విధానం ద్వారా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న "స్టార్ట్ అప్ కడప" నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన తో కలిసి సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. "ప్రతి ఇంటి నుంచి ఒక స్టార్ట్ అప్" అనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా జిల్లా యంత్రాంగం వినూత్నంగా ఈ కేంద్రాన్ని రూపొందిస్తోందన్నారు. యువతలో సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం అందిస్తూ, కొత్త వ్యాపారాలకు మార్గనిర్దేశం చేసే కేంద్రంగా ఇది రూపుదిద్దుకుంటోందని చెప్పారు. అత్యాధునిక సాంకేతిక సదుపాయాలు, కో-వర్కింగ్ స్పేస్‌లు, శిక్షణా కేంద్రాలు, సమావేశ మందిరాలు, వ్యాపార సలహా సేవలు వంటి అన్ని మౌలిక వసతులతో నిర్మితమవుతున్న ఈ కేంద్రం ద్వారా స్టార్ట్ అప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్య తరహా పారిశ్రామికవేత్తలకు ఒకే వేదికపై అవసరమైన సహకారం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. దీంతో కడప జిల్లా పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా ఎదిగే అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రస్తుతం ఫినిషింగ్ పనులు, గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కడప నగర పాలక సంస్థ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, హౌసింగ్ పీడీ రాజారత్నం, స్టెప్ సీఈవో జోయల్ విజయ్ కుమార్, కాంట్రాక్టర్లు, ప్రాజెక్ట్ డిజైనర్లు, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘన నివాళి

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా 11వ వర్ధంతి కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 27)

భారతదేశ 11వ రాష్ట్రపతి, భారత రత్న, "మిస్సైల్ మ్యాన్" డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 11వ వర్ధంతి సందర్భంగా మార్కాపురం జిల్లా కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశాభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుమలయ్య మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శమని, క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసన్న కుమారి, శిరీష కుమారి, చందన, హయత్, కృష్ణయ్య, సంధ్య, శంకర్, నాయబ్ రసూల్, మాలిక్, ఎన్.వి. రమణారెడ్డి, పురుషోత్తమ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మురళి, తిరుపాలు, బాలయ్య, నారాయణ, శ్రుజన ప్రియతో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకు ఘనంగా నివాళులర్పించారు.

# వర్జీనియా పొగాకుకు క్వింటాకు రూ.25వేలు సరాసరి ఇవ్వాల్సిందే

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1000 కోట్లు నిధులు కేటాయించి, ప్రభుత్వ రంగ సంస్థలచే కొనుగోలు చేయించాలి
- లేని పక్షంలో ఈ నెల 29న త్రోవగుంట, టంగుటూరు టోల్ ప్లాజా వద్ద రహదారి దిగ్బంధనం చేస్తాం
- బుల్లి, బుల్లి ఉపయోగాలతో రైతులను మోసం చేయడం
- ముఖ్యమంత్రి మానుకోవాలి
- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 27)

పొగాకు కు క్వింటాకు సరాసరి ధర రూ.25 వేలు ఇవ్వాల్సిందేనని, అందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1000 కోట్లు నిధులు కేటాయించి, ప్రభుత్వ రంగ సంస్థలచే వర్జీనియా పొగాకును కొనుగోలు చేయించాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు జిల్లాలోని పోవాకు రైతాంగాన్ని చైతన్య పరుస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో చేపట్టిన రైతు చైతన్య మోటార్ బైకు ప్రచార ర్యాలీ సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా స్థానిక మాదాల నారాయణస్వామి భవన్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చుండూరు రంగారావు మాట్లాడుతూ ఎఫ్‌సివి పొగాకు రైతులు 2026లో కార్పొరేట్ వ్యాపారుల వ్యూహానికి గురై మార్కెట్ సంక్షోభంలో కూరుకుపోయారన్నారు. ఈ సంక్షోభ నివారణ కోసం గత మూడు నెలలుగా సంయుక్త కిసాన్ మోర్చా అనేక రూపాలలో ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోతుందన్నారు. రైతులను కలుపుకొని పలు ఆందోళన కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఆందోళనలు చేసిన ప్రతిసారి ఏదో సమీక్షలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలల సమయం గడుస్తున్నప్పటికీ, క్రియాశీలకమైన నిర్ణయం ఏమి చేయకుండా, సమస్యను మభ్యపెట్టే ధోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. అది చాలదు అన్నట్లు రైతులకు ఏదో చేస్తున్నట్లు భ్రమ కలిగించేలా, సంక్షేమ నివారణకు తీసుకోవలసిన చర్యలను కూడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1978, 1983, 1989, 1995, 1999, 2020లలో మాదిరి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలచే పొగాకు కొనుగోలు చేయించడం లేదని విమర్శించారు. నాడు ప్రభుత్వ రంగ సంస్థల చే పొగాకు నువ్వు కొనుగోలు చేయించడం ద్వారా రైతులకు కొంత మేర ఆ గిట్టుబాటు ధర, కొన్ని ప్రాంతాలలో లాభాలు కూడా వచ్చాయన్నారు. అయితే నేటి ముఖ్యమంత్రి రైతుల పట్ల కనిపిస్తున్న ప్రేమంతా నటనే అని తేలిపోయింది అన్నారు. ముఖ్యమంత్రి జూన్ 18వ తేదీన రైతుల ఆందోళనను సమసిపోయేందుకు ఒక రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు కొనుగోలు సరాసరి ధర క్వింటాకు రూ. 2,226 వంతున 18 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆయన మళ్లీ రైతుల ఆందోళనకు స్పందించి జూలై 8న నిర్వహించిన సమీక్ష 33 మిలియన్ల పొగాకు కొనుగోలు అయిందన్నారు. ఆనాటికి సదాసరి ధర కిలోకు రూ.206కు దిగజారి పోయిందన్నారు. 2026 జూలై 26 నాటికి కిలోకు రూ.200కు మరింత దిగజారిందన్నారు. ముఖ్యమంత్రి సమీక్ష కాలంలో కేజీ పొగాకు రూ.26 వంతున తగ్గిందని విమర్శించారు.



అంటే వ్యాపారులు ఎవరు ముఖ్యమంత్రి ఆదేశాలను ఖాతరు చేయలేదని పేర్కొన్నారు. అయితే ముఖ్యమంత్రి మాత్రం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు అంటూ, వడ్డీ లేని రూ.60 వేల రూపాయలు, లో గ్రేట్ పొగాకు కొనుగోలు చేసేందుకు, ధరలలో వ్యత్యాసాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తాయని బుల్లి బుల్లి ఉపాయాలతో రైతులపై ఉపయోగించేందుకు ముఖ్యమంత్రి తన సామర్థ్యాన్ని ఉపయోగిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి తాత్కాలికమైన ఆశలకు రైతులు లొంగరని, పొగాకుకు మద్దతు ధర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ. వేయి కోట్ల నిధులు కేటాయించి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించడం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పొగాకు ధర సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కొనసాగుతుందని అందులో భాగంగానే ఈ నెల 29వ తేదీన జాతీయ రహదారుల దిగ్బంధన కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆందోళన కార్యక్రమాలు త్రోగుంట సమీపంలోని ముదిగొండి బ్రిడ్జి వదల మండవవారిపాలెం రోడ్డు సమీపంలో టంగుటూరు టోల్ ప్లాజా వద్ద నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పొగాకు రైతులు, రైతు కూలీలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అరెస్టు లైన చేయండి, పొగాకుకు గిట్టుబాటు ధరలైన ఇవ్వండి అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి రాకపోతే రూ. 1000 కోట్లు నిధులు కేటాయించి ఎంతవరకు ఆందోళనలు వివిధ రూపాలలో చేస్తూనే ఉంటామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులు, రైతు కూలీలు వేలాదిగా పాల్గొన్నప్పుడు మాత్రమే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఈ సందర్భంగా రంగారావు పేర్కొన్నారు. అయితే అనారోగ్యంతో బాధపడుతూ అంబులెన్స్ ప్రయాణిస్తున్న వారికి మాత్రం పోలీసుల సూచన మేరకు దారి ఇవ్వటం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంబులెన్స్ రాకపోకులకు పోలీసులు తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జుజ్జురి జయంతి బాబు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ లలిత కుమారి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పమిడి వెంకట్రావు, తూబాటి శ్రీకాంత్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సిఎస్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి పరిటాల కోటేశ్వరరావు, టీ ప్రభాకర్, బి పద్మ, ఆర్ లక్ష్మి, జి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి వైఫల్యాల పై దండెత్తండి

- వైఎస్ఆర్‌సిపి ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణలో
- మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పిలుపు
- రెండేళ్ల పాలనలో మోసపోయామన్న భావనలో ప్రజలు
- అరకొర పనులు కూడా పూర్తి చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం
- డిఎస్‌సి స్కామ్ పై సీబీఐ విచారణకు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 27)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటినా, ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైయస్సార్సీపీ విద్యార్థి, యువత విభాగాల ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన (రేపు) జిల్లా కేంద్రాల్లో నిర్వహించతలపెట్టిన నిరసన ర్యాలీకి సంబంధించిన ప్రచార పోస్టర్‌ను ఆయన సోమవారం మైదుకూరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మరియు సకల జనులు ఈ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఎన్నికల హామీలన్నీ అబద్ధాలే...** చంద్రబాబు నాయుడు గడప గడపకూ వచ్చి ఇచ్చిన అబద్ధపు హామీలను ప్రజలు స్పష్టంగా గుర్తించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి, ఏ ఘనకార్యం చేశారని టిడిపి నాయకులు 'విజయోత్సవ ర్యాలీలు' నిర్వహిస్తున్నారు? ప్రజలను మళ్లీ మోసం చేయడానికి వస్తున్న కూటమి నేతలకు సమాధానం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. హామీలు నెరవేర్చకుండా ఊళ్లల్లోకి రావడానికి వారికి సిగ్గుగా అనిపించడం లేదా?" అని రఘురామిరెడ్డి ప్రశ్నించారు.

**కూటమి నేతలను నిలదీయాలి...** ప్రతీ మహిళకు ఇస్తానన్న 'ఆడబిడ్డ నిధి', ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీలు ఏమయ్యాయని తమ గ్రామానికి వచ్చే టిడిపి నేతలను మహిళలు నిలదీయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక చంద్రబాబు అందరినీ దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను సైతం వంచించారని, ఇటీవల జరిగిన డి.ఎస్.సి స్కామ్‌పై తక్షణమే సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**అభివృద్ధి పనుల నిలిపివేత**
**పోలీసుల అండతో సంబరాలు**

మైదుకూరు పట్టణంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన బాలికల పాఠశాల భవన నిర్మాణ పనులను తమ హయాంలోనే 80 శాతం పూర్తి చేశామని గుర్తుచేశారు. ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్నా మిగిలిన 20 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, కేవలం పోలీసుల అండ చూసుకుని మాత్రమే కూటమి నాయకులు బయట తిరగగలుగుతున్నారని రఘురామిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి విద్యార్థి, యువత విభాగాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనీస పనికి, కనీస వేతనం ఇవ్వాలి

## జూన్ 31న ఛలో కలెక్టరేట్‌ని జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూలై 27)

ప్రభుత్వ స్కీమ్‌లలో పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశా, వీవోఏ, మధ్యా హ్నభోజన కార్మికులకు ప్రభుత్వ శాఖలలో ప నిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని బాపట్ల జిల్లా సిఐటియు అధ్యక్షుడు వసంతరావు ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు. సోమవారం చిన్నగంజాం ఎంపిపి స్కూల్ నందు సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం వసంతరావు అధ్యక్షతన మండల సిఐటియు కార్యదర్శి ప్రతాప్ కుమార్ పర్యవేక్షణలో సిఐటియు మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ స్కీం వర్కర్లుకు పేరిగిన ధరల దృష్ట్యా కనిస వేతనం రూ.26,000 వేతనం అందిచాలని డిమాండ్ చేసారు. కార్మికుల సమస్యల పై ఈ నెల 31న జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు కార్మికులు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి జి ప్రతాప్ కుమార్, జివి రాంప్రసాద్‌రెడ్డి, అంగన్వాడీ, అశా వర్కర్లు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# వసతిగృహాల్లోని 4881 మంది విద్యార్థులకు రూ.1,27,781ల మెటీరియల్స్ పంపిణి





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూలై 27)

మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ విద్యార్థులకు సోమవారం మెటీరియల్స్ అనగా బ్లాంకెట్స్, స్వెటర్స్, టర్కీ టవల్స్, బెడ్షీట్స్ పంపిణీ కార్యక్రమం సోషల్ వెల్ఫేర్ అధికారి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయసునిత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద బలహీన వర్గాల విద్యార్థులు వసతి గృహాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు కలిగించి విద్యలో రాణించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం జిల్లాలో ఉన్న 47 వసతి గృహాల్లో సుమారు 4881 మంది విద్యార్థులకు రూ.1,27,781లు విలువచేసే మౌలిక వస్తువులను జిల్లాలోని నాలుగు పాయింట్లలో గల విద్యార్థులకు పంపిణీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఇంటిని మరిపించే వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉండే విధంగా అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చి విద్యలో అత్యున్నత స్థాయికి ఎదగాలన్నదే ఆయన ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి తమ గ్రామాన్ని, జిల్లాను, రాష్ట్రాన్ని, దేశభవిష్యత్తుకు దోహదపడే విధంగా ఇష్టపడి, కష్టపడి విద్యను అభ్యసించి మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కన్న తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని వారు ఆకాంక్షించారు. అంతే కాదు వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల కొరకు సుమారు రూ.25 వేలు విలువ చేసే 35 స్టడీ చైర్లు, ప్యాడ్‌లను అందించిన గ్రామస్థుడు వెలుగు కాశీరావుకు మనస్ఫూర్తిగా వారు అభినందనలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కనుక మీరు విద్యార్థి దశ నుండే కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె శిరీష, ఎంఈఓ టి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం సుధాకర్, కుర్చీల దాత వెలుగు కాశీరావు, ఎస్‌డబ్ల్యూ కె తిరుపతయ్య, స్థానిక హాస్టల్ వార్డెన్ కందుల వెంకటరెడ్డితో పాటు మిగిలిన పాయింట్ల వార్డన్‌లందరూ, స్థానిక హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.







## కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న నాయకులు

### 54వ బూత్‌లో ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రారంభించిన దాదా



(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 27)

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా కంభం మండలంలోని కంభం గ్రామపంచాయతీ పరిధిలో 54వ బూత్‌లో కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికీ చేరవేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సయ్యద్ అనీస్ అహమ్మద్, ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా), సీనియర్ నాయకులు పఠాన్ నాగూర్ అలీ ఖాన్, షేక్ ఫజల్, ఐటీడీపీ మండల అధ్యక్షుడు షేక్ ఫయాజ్, ఐటీడీపీ యూత్ నాయకుడు ఆనంద్, పఠాన్ బబ్లు ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి ప్రింటర్ బహూకరణ



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూలై 27)

మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పమిడి అనిల్ కుమార్ రూ. 7 వేలు విలువగల ప్రింటర్‌ను సోమవారం పంచాయతీ కార్యాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన పత్రాలు ముద్రణకు ప్రింటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పమిడి శ్రీకాంత్, పమిడి వెంకట్రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

### 13వ వార్డులో ఇంటింటి ప్రచారం

### రూ.25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూలై 27)

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనా విజయాలు, సంక్షేమ కార్యక్రమాలపై మైదుకూరు మున్సిపాలిటీ 13వ వార్డు శ్రీరామ్ నగర్ హైస్కూల్ ఎదురుగాలో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. స్థానికుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని భరోసానిచ్చారు. రూ.25 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం అనంతరం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ గ్రాంట్ కింద మంజూరైన రూ.25 లక్షల నిధులతో 13వ వార్డులో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పుట్టా శంకుస్థాపన చేశారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని, భవిష్యత్తులో స్థానిక అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు నరసింహులు, కూటమి ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వార్డు ప్రజలు, అభిమానులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.







## ప్రజలకు చేరువైన సంక్షేమం, అభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూలై 27)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చిన్నగంజాం మండలంలోని కూటమి నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నగంజాం గ్రామంలో ఇంటింటికి పర్యటించి రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. 'రెండేళ్ల నమ్మకం - సంక్షేమం, అభివృద్ధి' కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అర్హత కల్గిన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా కూటమి పాలన సాగుతుందని వివరించారు. ప్రజలకు చేరువైన సంక్షేమం, వేగవంతమైన అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 27)

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. ఒంగోలు నగరంలోని సోమవారం 36వ డివిజన్ లోని 100వ బూత్ నందు జనార్ధన్ రావు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ కూటమి రెండేళ్ల ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కార్యక్రమం కొనసాగుతోందన్నారు. సూపర్ 6 హామీలు, పొందిన లబ్దిని ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. కూటమి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం పథకాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి మరియు సంక్షేమం కార్యక్రమాలు నిర్వహిస్తుందని తద్వారా రాష్ట్ర ప్రజలకు లబ్ది చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు బండారు మదన్, క్లస్టర్ ఇంచార్జి పాటిబండ్ల వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు నల్లూరి ప్రదీప్, కే కుసుమ కుమారి, పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 29న ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు రెండు చోట్ల రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగు పోటీలు

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూలై 27)

మైదుకూరు మండల పరిధిలో శ్రీశ్రీశ్రీ అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో ఈ నెల 29న బుధవారం గురు పౌర్ణమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు స్వామివారి శిష్యబృందం తెలిపింది. ప్రస్తుతం స్వామివారు ఆదిరెడ్డిపల్లి దాటిన తర్వాత తెలుగు గంగ పంట కాలువ సమీపంలోని ముసన్నాయపల్లి ఆశ్రమంలో వేంచేసి ఉన్నారని, గురు పౌర్ణమి సందర్భంగా భక్తులకు స్వామివారి ప్రత్యేక దర్శనం ఉంటుందని పేర్కొన్నారు.

**ఊళ్ కేటగిరి బండలాగు పోటీలు :**

ముసన్నాయపల్లి, కొత్తపల్లి, తిప్పిరెడ్డిపల్లి, ఆదిరెడ్డిపల్లి గ్రామాల మధ్యగల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణంలో జరుగుతాయి. గెలుపొందిన ఎడ్ల జతలకు వరసగా రూ.50వేలు, రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5 వేలు బహుమతులుగా అందజేస్తారు. సమాచారం కోసం 6304089212 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

**ఆరు పళ్ల విభాగం పోటీలు :**

ధరణి తిమ్మాయపల్లి గ్రామంలోని ఆశ్రమం వద్ద జరుగుతాయి. వీరికి వరసగా రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5 వేలు బహుమతులు ఉంటాయి. సమాచారం కోసం 9963429928 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా కె అశోక్ కుమార్ బృందంచే కోలాట ప్రదర్శనలతో పాటు ముసన్నాయపల్లి, ధరణి తిమ్మాయపల్లి రెండు చోట్లా భక్తులకు మహా అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోటీలలో పశుపోషకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# భారత దేశం గర్వించదగ్గ మహా మనిషి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్







(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 27)

భారత మాజీ రాష్ట్రపతి, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ వర్ధంతిని కంభం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోళ్ళ సుబ్బరత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అబ్దుల్ కలామ్ విగ్రహానికి ఎంఈఓ అబ్దుల్ సత్తార్‌తో కలిసి పూలమాలలతో ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన వక్తలు కలామ్ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన జీవన విధానం భావి తరాలకు ఆదర్శం అని, ఎక్కడో తమిళనాడు లోని మారుమూల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని ఒక శాస్త్రవేత్తగా, మేధావిగా, భారత రాష్ట్రపతిగా శిఖరాగ్రానికి ఎదిగిన భరతమాత ముద్దు బిడ్డ కలామ్ అని ఆయన సేవలను, గొప్ప వ్యక్తిత్వాన్ని కీర్తించారు. సీనియర్ లయన్ సభ్యులు సయ్యద్ జాకీర్ హుస్సేన్ కార్యక్రమ కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో మరో లయన్ సభ్యులు, అదే ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు గూటూరి సత్య రామారావు తన సొంత నిధులతో విద్యార్థులకు ఉచితంగా పలకలు, ఎక్కాల పుస్తకాలు మరియు బోధన సామాగ్రి అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ తిరుమలయ్య, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, హజరత్ గూడెం మాజీ సర్పంచ్ మహబూబ్ పీరా, కంభం మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసీం,ఎంపీటీసీ రఫీ, విశ్రాంత ఉపాధ్యాయులు అబ్దుల్ కలామ్,జలీల్, ముస్లిం పెద్దలు, లయన్స్ క్లబ్ సభ్యులు అయిన విశ్రాంత ఎస్ఐ కొండయ్య, డిప్యూటీ ఎంపీడీఓ బ్రహ్మయ్య, పగడాల పాండు, తాటికొండ కాశయ్య, వెంకట రావు, క్లబ్ కోశాధికారి నాగేశ్వరరావు, కార్యదర్శి మహబూబ్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 30న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 27)

మున్సిపల్ కార్మికులను, వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సిబ్బందికి మినిమం టైమ్ స్కేల్ హెచ్‌ఆర్ పాలసీ అమలు, పర్మినెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన జరుగు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మార్కాపురం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వరరెడ్డి కోరారు. సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఛలో కలెక్టరేట్ గోడపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో విఫలమయ్యాయని అన్నారు. నగర పంచాయతీ మున్సిపల్ కార్మికులు, వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ మిషన్ వంటి ప్రభుత్వ పథకాల్లో ఆప్కాస్ అవుట్ కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటీఎస్ అమలు చేయాలని రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల పనిచేస్తున్న లక్షలాది మంది కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల మేరకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న ఉత్తర్వులను అమలు చేయడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం, మినిమం టైం స్కేల్, హెచ్‌ఆర్ పాలసీ, అమలు చేయాలని కోరుతూ 30వ తేదీన మార్కాపురం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పొదిలి మండల కార్యదర్శి బి కోటేశ్వరరావు, నగర పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగేంద్రమ్మ, అంజమ్మ పోలేరమ్మ, లింగమ్మ, స్వరూప, లీల, చిన్నక్క, ప్రభావతి, రాజమ్మ, సుబ్బారావు, అంకిత్, ఏడుకొండలు, కార్మికులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 పోస్టర్‌ను ఆవిష్కరించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్




(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 27)

అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 పోస్టర్‌ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి ఛాంపియన్‌షిప్ 2026లో మైదుకూరు నియోజకవర్గానికి చెందిన యువ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అండర్ 17, అండర్ 18, అండర్ 23 విభాగాల్లో నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించబడుతున్న ఈ ప్రతిష్టాత్మక క్రీడా పోటీలు జూలై 21 నుండి ఆగస్టు 29 వరకు జరుగనున్నాయని తెలిపారు. యువత ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను ప్రదర్శించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మైదుకూరు నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై, మన నియోజకవర్గానికి, వైఎస్సార్ కడప జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఇంటింటికి టీడీపీ ప్రచారానికి ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ ఘన శ్రీకారం

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జులై 27)

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న “ఇంటింటికి టీడీపీ’వ ప్రచార కార్యక్రమానికి సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ సోమవారం మద్దిపాడు గ్రామ బీసీ కాలనిలో ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలిసి, కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి అందజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మద్దిపాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో రూ.3 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేపట్టి గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేశామని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ తెలిపారు. ప్రజల మద్దతుతో అభివృద్ధి, సంక్షేమ పాలనను మరింత ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మన్నెం శివ నాగమల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మద్దిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్‌ఆర్), మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, మండవ జయంత్ బాబు, క్లస్టర్ ఇంచార్జి శివకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు రఘు, దార్ల రామారావు, కుమార స్వామి, దేవబత్తిన ప్రసాద్, సుద్దపల్లి అనిల్, సుబ్బారావు, చైతన్య, మండల, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









## ప్రశ్నాపత్రాల లీకేజీల వల్ల చనిపోయిన విద్యార్థులకు జోహార్లు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 27)

కేంద్ర ప్రభుత్వం ఈ 10 సంవత్సరాల కాలంలో 152 ప్రశ్నపత్రాల లీకేజీకి కారణమైందని, ఈ విద్యా సంవత్సరంలో నీట్ ప్రవేశపరీక్ష లీక్ కావటం వల్ల 20 మంది విద్యార్థులు చనిపోయారని , ఆ విద్యార్థులకు ఆత్మశాంతి కలగాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి డి యస్ యూ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ూ.రాజశేఖర్ అన్నారు. సోమవారం నాడు ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద చనిపోయిన విద్యార్థులకు నివాళులర్పించారు. కార్యక్రమం ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ... విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం తన చెప్పు చేతుల్లో ఉంచుకొని, రాష్ట్రాల ఫెడరల్ హక్కులను దెబ్బతీస్తూ, జాతీయస్థాయి ప్రవేశ పరీక్షలను నిర్వహించే బాధ్యతను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చీూా లకు అప్పజెప్పిందన్నారు.. ఈ ఎన్టిఏ సంస్థ తన లోప భూఇష్ట విధానాల వల్ల ఈ 10 సంవత్సరాలు కాలంలో 152 ప్రవేశ పరీక్ష ల పేపర్ లను లీక్ చేసిందన్నారు. అయినప్పటికీ ఆ సంస్థ మీద చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.. విద్యావ్యవస్థలో ప్రక్షాళన చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఇటీవల ఢిల్లీలో విద్యార్థులు ఆందోళన చెస్తుంటే, ఢిల్లీ పోలీసులు విద్యార్థుల మీద లాఠి లతోటి తోటి విరుచకపడిందన్నారు.. ఫలితంగా వేలాది మంది విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, అనేకమంది విద్యార్థులు హాస్పిటల్లో ఇప్పటికీ చికిత్స చేయించుకుంటున్నారన్నారు. .అయినప్పటికీ విద్యార్థులు విద్యాశాఖ మంత్రి తోటి రాజీనామా చేయించారు.. అంతేకాకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ )ని రద్దు చేయాలన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి బి పద్మ మాట్లాడుతూ.. ఢిల్లీలో జరిగిన విద్యార్థుల పోరాటం రాబోయే తరాలకు చారిత్రాత్మక స్ఫూర్తి అని, విద్యార్థులు ఆత్మహత్యల వైపు కాకుండా, పోరాడి సాధించుకోవాలని మాట్లాడారు. రాష్ట్రంలో కూడా కూటమి ప్రభుత్వం డీఎస్సీ లాంటి పరీక్షల నిర్వహణలో, కొన్ని విమర్శలు ఎదుర్కొందని, దాని మీద స్పష్టమైన విచారణ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యూ నాయకులు కోటయ్య, సచిన్, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు రామ్మోహన్, మహిళా సంఘం నాయకులు అమ్మాజీ, మోజెష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనం అనుమతికి కృషి చేస్తా మార్కాపురం జిల్లా విద్యాశాఖ అధికారి సామా సుబ్బారావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 27)



దాతల సహాయసహకారంతో ఏర్పాటు చేసిన పాఠశాల భవనం అనుమతి కోసం తన వంతు కృషి చేస్తానని మార్కాపురం జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు తెలిపారు. పట్టణంలోని శివారు ప్రాంతమైన శ్రీపతినగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యారని తెలుసుకున్న ఆయన సోమవారం కాలనీలోని పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ పదేళ్లకు పైగా కాలనీలో తాము నివాసం ఉంటున్నామని, ఇప్పటి వరకు మా పిల్లల కోసం పాఠశాల ఏర్పాటు చేయలేదని డిఈఓ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వాలు ఎన్నో మారాయని, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పాఠశాల అవసరమని ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాతల సహాయ, సహకారాలతో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల భవనం ఏర్పాటు చేశారని, అయితే అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రారంభానికి నోచుకోలేదన్నారు. భవనం పూర్తయిన తరువాత కూడా ఎంతో మందికి విన్నవించామని, ఎవరు పట్టించుకోలేదని చెప్పారు. స్పందించిన విద్యాశాఖాధికారి పాఠశాల భవనం అనుమతుల విషయం ఉన్నతాధికారులకు తెలియజేస్తానని తెలిపారు. వారి ఆదేశాల మేరకు చర్యలు తీకుంటానని హామీ ఇచ్చారు. దాతల సహాయంతో పాటశాల భవనం ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాదం వెంకటేశ్వరరెడ్డి, మానవత సంస్థ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.





